క్లుప్తంగా

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి


నూతన కమిటీని సన్మానించిన ఉద్యోగులు

మార్కాపురం: మార్కాపురం తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆ సంఘ నూతన అధ్యక్షుడు కొల్లి చెంచిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో మార్కాపురం తాలూకా యూనిట్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెంచిరెడ్డి తెలిపారు. కార్యదర్శిగా వ్యవసాయశాఖ నుంచి బండి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా రెవెన్యూ నుంచి బడేసాహేబ్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా వైద్య శాఖ నుంచి ఎం.కాశయ్య, ఆర్గనైజేషన్ సెక్రటరీగా నేతాజీ, వైస్ ప్రెసిడెంట్ ఇలియాజ్ అహమ్మద్‌ఖాన్, నాయబ్‌రసూల్, సహాయ కార్యదర్శిగా శివకుమార్, ఈసీ మెంబర్‌గా సురేష్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఉదయభాను వ్యవహరించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు చిన్నపురెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, పాండురంగారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత పోటీల్లో విజేతలకు బహుమతులు


బహుమతులు పొందిన చిన్నారులు

మార్కాపురం టౌన్: విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం భగవద్గీత జిల్లా స్థాయి కంఠస్థం పోటీలు పట్టణంలోని వెంకచ్చమ్మ గుడి ఆవరణలో నిర్వహించారు. ఈ పోటీలకు మార్కాపురంతోపాటు గిద్దలూరు, యర్రగొండపాలెం, త్రిపురాంతకం ప్రాంతాల నుంచి 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందినవారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వీరారావు, కోశాధికారి గోరంట్ల వెంకటరెడ్డి, కార్యదర్శి రమణ, గురుస్వామి కోటేశ్వరరావు, చలపతి, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

క్రేన్ ఢీకొని తండ్రీకొడుకులకు గాయాలు

మార్కాపురం: బైక్‌ను క్రేన్ ఢీకొట్టడంతో తండ్రీ కొడుకులకు గాయాలైన సంఘటన ఆదివారం స్థానిక చెరువుకట్టపై చోటుచేసుకుంది. పట్టణ ఎస్సై కోటేశ్వరరావు కథనం మేరకు.. తర్లుపాడు మండలం కేతగుడిపి గ్రామానికి చెందిన ఇసాకు తన భార్య తిరుపతమ్మ, కుమారుడుతో కలిసి క్రిస్మస్ పండగకు దుస్తులు కొనేందుకు ఆదివారం మధ్యాహ్నం మార్కాపురం వచ్చాడు. సాయంత్రం స్వగ్రామానికి వెళ్తుండగా చెరువుకట్టపై వీరి బైక్‌ను క్రేన్ ఢీకొట్టడంతో ఇసాకు, ఆయన కుమారుడికి గాయాలయ్యాయి. తిరుపతమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


దొనకొండ: విద్యుత్ దీపాలతో ముస్తాబైన ఏబీఎం చర్చి


బేస్తవారిపేట: సహాయమాత చర్చిలో పశువులపాక


దొనకొండ: విద్యుత్ దీపాల అలంకరణలో ఆర్‌సీఎం చర్చ్

క్రిస్మస్ ఏర్పాట్లు పూర్తి

ఎమ్మెల్యే కేపీ.. మాజీ ఎమ్మెల్యే జంకె శుభాకాంక్షలు


ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి


జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జంకె

మార్కాపురం టౌన్: క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని మార్కాపురం నియోజకవర్గ క్రైస్తవులకు ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. క్రీస్తు చూపిన మార్గంలో నడచుకుని ఇతరుల పట్ల ప్రేమ, శాంతి, దయ, క్షమ గుణం కలిగి ఉండాలని కోరారు.

పెద్దదోర్నాల: క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు మండలంలోని పలు ప్రార్థన మందిరాలు ముస్తాబయ్యాయి. సోమవారం వివిధ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. రంగుల విద్యుద్దీపాలు, నక్షత్రాలతో క్రీస్తు దేవాలయాలను శోభాయమానంగా అలంకరించారు. పట్టణంలోని పలు దుకాణాల్లో క్రిస్మస్ ట్రీలు, నక్షత్రాలను విక్రయించేందుకు సిద్ధం చేశారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో క్రైస్తవ సోదరులు వారి వారి గృహాలపై క్రిస్మస్ నక్షత్రాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రార్థన మందిరాలన్నీ సర్వాంగసుందరంగా ముస్తాబయ్యాయి.

బేస్తవారిపేట: అర్ధవీడు మండలంలోని చింతమెల్లెలపాడులో క్రిస్మస పర్వదినం సందర్భంగా బేస్తవారిపేటకు చెందిన చేయూత మిత్రమండలి ఆధ్వర్యంలో క్రిస్మస్ కానుకను ఆదివారం పంపిణీ చేశారు. 26 మంది పేదలకు నైలాన్ దోమతెర, నిత్యావసర వస్తువులు అందించారు. చేయూత మిత్రమండలి సభ్యులు ఉపాధ్యాయులు దూదేకుల నబి, మద్దుల వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: క్రిస్మస్ పండగ సందర్భంగా చర్చిలు ముస్తాబవుతున్నాయి. హోలి అపోస్తలుల దేవాలయంలో ఏర్పాటు చేసిన క్రీస్తు జన్మస్థలమైన పశువుల కొష్టాన్ని తీర్చి దిద్దారు. పట్టణంలోని తెలుగు బాప్టిస్ట్, హోసన్న మందిరం, జీఎల్‌ఐ మినిస్ట్రీస్, పెంతికోస్త, హోలి అపోస్తుల చర్చి, లూథరన్, సెవెన్త్‌డే, ఎల్‌ఈఎఫ్, చర్చి ఆఫ్ క్రైస్త తదితర చర్చిలను సన్నద్ధం చేశారు.

గ్రామాల్లో క్రిస్మస్ సందడి

గ్రామాల్లో క్రిస్మస్ సందడి నెలకొంది. సోమవారం క్రిస్మస్ పండగ కావడంవలన గత రెండు రోజులుగా ఆయా ప్రాంతాల్లోని క్రిష్టియన్ పాలెంలో క్రిస్మస్ స్టార్‌లను ఏర్పాటు చేసుకున్నారు. దుస్తులను, పండుగకు కావాల్సిన నిత్యావసర వస్తువులను కొనుగోలు చేశారు.

బేస్తవారిపేట: స్థానిక సహాయ మాత చర్చిలో క్రీస్తు జననంపై పశువులపాకను ప్రత్యేకంగా తయారు చేశారు. ఏడాదికి ఒకసారి వచ్చే పండుగను ఘనంగా క్రైస్తవ విశ్వాసులు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఎస్సీ కాలనీలు, చర్చిల వద్ద ఏర్పాటు చేసిన స్టార్లు మెరిసిపోతున్నాయి.

దొనకొండ: క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండగ పురస్కరించుకుని దొనకొండలోని ఆర్‌సీఎం, ఏబీఎం, సీఎస్‌ఐ, లూథరన్, బెరాకా , కల్వరీ చర్చిలు విద్యుత్ దీపాలతో ముస్తాబయ్యాయి. యువకులు స్టార్ ఏర్పాటు చేశారు. దొనకొండలోని 1932లో బ్రిటిష్ వారు ఏబీఎం చర్చి నిర్మించగా.. 2010లో బెల్ టవర్ నిర్మించారు.

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు

మార్కాపురం: క్రిస్మస్ వేడుకలకు మార్కాపురం ప్రాంతంలోని చర్చిలు ముస్తాబయ్యాయి. ఈ నెల 25న సోమవారం క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. లోకానికి జ్ఞాన వెలుగులను ప్రసాదించిన క్రీస్తు జన్మదినాన్ని క్రైస్తవులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఇప్పటికే పలు చర్చిల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. క్రిస్మస్ స్టార్లతో పాటు రంగు రంగుల విద్యుత్ దీపాలతో చర్చిలను అలంకరించారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆయా ప్రార్థన మందిరాల్లో క్రీస్తు జననం గురించిన బోధనలను వినిపిస్తారు. మార్కాపురం పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో సుమారు 87వరకు దేవుని ప్రార్థనా మందిరాలున్నాయి. ఎస్వీకేపీ కళాశాల రోడ్డులోని ఆంధ్రా ఇవాంజికల్ లూథరన్ చర్చి 1933లో ఆవిర్భవించింది. క్రీస్తు లూథరన్ దేవాలయంగా పిలుస్తున్న ఈ చర్చిని అమెరికా దేశస్తుడు ఫాదర్ హయ్యర్ ప్రారంభించారు.

మార్కాపురం రూరల్: స్థానిక ఏబీఎం కాంపౌండ్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా వైద్యశాలలోని రోగులకు, స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలోని చిన్నారులకు పండ్లు, బ్రెడ్లతో పాటు నిత్యావసర వస్తువులను అందించారు. ఏసుక్రీస్తు బోధనలను పాటించాలని సూచించారు. 16వ బ్లాకు కౌన్సిలర్ దారివేముల హర్షిత, యూత్ సభ్యులు ప్రమోద్, కిరణ్‌వికాస్, భాస్కర్, వెంకట్, హెర్వెస్ట్, కిట్టు, డెన్నిస్ తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: గ్రామాల్లో యువకులు ఏసుక్రీస్తు బ్యానర్లతో పాటు న్యూ ఇయర్ బ్యానర్లు ఏర్పాటు చేశారు. వారం రోజులుగా కాలనీల్లో సెమీ, ఐక్య క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దూర ప్రాంతాల్లోని క్రైస్తవులు పల్లెలకు తరలి వచ్చారు. కొత్త బట్టలు కొనుగోళ్లు, క్రిస్మస్ స్టార్లు, న్యూ ఇయర్ బ్యానర్లు, స్టార్‌ల కొనుగోళ్లతో ఫ్యాన్సీ షాపుల వద్ద సందడి నెలకొంది.

ముండ్లమూరు: రమణారెడ్డిపాలెంలోని శ్రీవేళాంగిణీమాత దేవాలయం, చిన ఉల్లగల్లులోని తెలుగు బాప్టిస్టు చర్చిలు, కమ్మవారిపాలెం, కెల్లంపల్లి, ముండ్లమూరు, వేంపాడు గ్రామాల్లో విద్యుత్ దీపాలతో అలంకరించారు. అర్ధ రాత్రి నుంచి దివ్యబలి పూజా కార్యక్రమాలు, ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయని పాస్టర్‌లు డేవిడ్‌హార్సన్, క్రాంతికుమార్ తెలిపారు.

దర్శి: దర్శనాపురి వేలాంగిని మాత చర్చ్, క్రిస్టియన్‌పాలెం తెలుగు బాప్టిస్ట్ చర్చ్‌లలో భారతి సిమెంట్ ఆధ్వర్యంలో 40కిలోల క్రిస్ మస్ కేక్‌లను కట్ చేసి పంచి పెట్టారు. భారతి సిమెంట్ జిల్లా మేనేజర్ ఎస్‌వీ సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెంకటలక్ష్మి పద్మావతి ఏజెన్సీస్ అధినేత, రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దర్శి: మండలంలో క్రిస్మస్ పండగ సందర్భంగా చర్చ్‌లు ముస్తాబయ్యాయి. చర్చ్‌లకు పెయింట్లు వేసి అందంగా తీర్చిదిద్దారు.

బూచేపల్లి శుభాకాంక్షలు





దర్శి: జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పండగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మద్దిశెట్టి



దర్శి: ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఏసు క్రీస్తు ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.


పెదారికట్లలో ముస్తాబైన ఆర్‌సీఎం చర్చి


దర్శి: ముస్తాబైన సెయింట్ గ్జేవియర్స్ చర్చ్


బేస్తవారిపేట: రంగుల విద్యుత్ కాంతులతో చర్చి


మార్కాపురం: తెలుగు బాప్టిస్టు టౌన్ చర్చి


చిన ఉల్లగల్లులో అలంకరించిన తెలుగు బాప్టిస్టు చర్చి


గొట్లగట్టులో ఓ ఇంటి ముందు క్రిస్మస్ ట్రీ


గొట్లగట్టులో ఫ్యాన్సీ షాపుల వద్ద సందడి


మార్కాపురం: రోగులకు పండ్లు, అందిస్తున్న చర్చి ప్రతినిధులు


బేస్తవారిపేట: క్రిస్మస్ కానుకల పంపిణీ


వై. పాలెంలో ముస్తాబైన ఆర్సీఎం చర్చి


దర్శి: క్రిస్మస్ కేక్‌కట్ చేస్తున్న పాస్టర్‌లు

వైభవంగా నగర సంకీర్తన


ప్రత్యేక అలంకరణలో గంగాభవాని అమ్మవారు


త్రిపురాంతకంలో నగర సంకీర్తన నిర్వహిస్తున్న భక్తులు


బేస్తవారిపేట: ప్రత్యేక అలంకరణలో కోటా సత్యమాంబదేవి

త్రిపురాంతకం: ముక్కోటి ఏకాదశి, ఏకాహం సందర్భంగా ఆదివారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు, నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. త్రిపురాంతకంలోని శ్రీ సీతారామస్వామి ఆలయం, శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ధనుర్మాసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా హరేరామ హరే కృష్ణ ఏకాహం నిర్వహించారు. నగర సంకీర్తన భక్తుజనులు వైభవంగా నిర్వహించి అనంతరం భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

బాలా త్రిపురసుందరీ దేవికి పూజలు

బాలా త్రిపురసుందరీ దేవి, శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయాల్లో ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. బాలా త్రిపురసుందరీ దేవి ఆలయంలో కుంకుమార్చనలు, త్రిపురాంతకేశ్వరస్వామికి అభిషేకం చేశారు. తెల్లవారుజాము నుంచి భక్తులు అమ్మవారు, స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు.

కోటా సత్యమాంబదేవి..

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్లు కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమపూజలు, అఖండహారతి పూజలు చేశారు. పలు గ్రామాల భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): జిల్లాలో ప్రసిద్ధి గాంచిన గుంటి గంగాభవాని అమ్మవారికి భక్తులు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. పొంగళ్లు పొంగించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. వై. కొండారెడ్డి కుటుంబ సభ్యులు అమ్మవారికి పొంగళ్లు పొంగించి 150 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చైర్మన్ కొసన గురుబ్రహ్మం సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

భక్తి శ్రద్ధలతో లక్ష్మీ నారాయణ హోమం


లక్ష్మీ నారాయణ హోమంలో పాల్గొన్న భక్తులు

మార్కాపురం: పట్టణంలోని షిరిడీ సాయిబాబా మందిరంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని గత 15 రోజుల నుంచి నిర్వహిస్తున్న ప్రత్యేక పూజల్లో భాగంగా ఆదివారం లక్ష్మీ నారాయణ హోమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సుమారు 500 మంది మహిళా భక్తులు 1.30 కోట్ల విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించినట్లు మందిర అధ్యక్ష కార్యదర్శులు గోపాలుని హరిహరరావు, పేరం సత్యనారాయణ తెలిపారు. పారాయణంలో పాల్గొన్న మహిళా భక్తులకు బహుమతులు అందించారు. ఈ నెల 26న దత్తజయంతి సందర్భంగా 108 మంది మహిళలతో కలశ పూజ, దత్తాత్రేయ స్వామికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, అన్నప్రసాద వితరణ జరుగుతుందని కోశాధికారి నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోపాలుని కృష్ణమోహన్, కొండయ్య, వెంకటేశ్వరరెడ్డి, ధూళిపాళ్ల మధు, నాగేశ్వరరావు, బొంతల భారతి, సుబ్బరత్నమ్మ, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర ప్రారంభం


యర్రగొండపాలెం: మారథాన్ రన్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

యర్రగొండపాలెం: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద మారథాన్ 2కె రన్‌ను ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి జెండాను ఊపి ప్రారంభించారు. ప్రథమ స్థానంలో నిలిచిన డి.చాంద్‌బాషకు సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా రూ. 1000, ద్వితీయ స్థానంలో నిలిచిన ఎ.సాంబశివరావుకు రూ. 600ను ఎంపీడీవో వై.వి.నాగేశ్వరప్రసాద్, తృతీయ స్థానంలో నిలిచిన జె.మహేంద్రనాయక్‌కు రూ.400 అందించారు. ఎంఈవో పి.ఆంజనేయులు, వెంకటాద్రిపాలెం పీహెచ్‌సీ డాక్టర్ చంద్రశేఖర్, ఎస్సై ఎం.వి.రాజేష్, వీఆర్వో రామారావు నాయక్, డి.శివాచారి, పీడీలు శ్రీనివాస్, బ్రహ్మనాయక్, రాజు నాయక్, జ్యోతి, సుభాషిణి పాల్గొన్నారు.

కంభం: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మంగళవారం కందులాపురం కూడలి నుంచి 5కె రన్ నిర్వహిస్తామని ఎంపీడీఓ ప్రసాద్ బాబు తెలిపారు. సచివాలయాల పరిధిలోని పురుషులకు, మహిళలకు రెండు గ్రూపుల ప్రకారం 228 గ్రూపులకు సంబంధించి ఐదు రకాల ఆటల పోటీలను ప్రభుత్వ జూనియర్ కళాశాల, జంగంగుంట్ల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, పెద్దనల్లకాల్వ, తురిమెళ్ళ, రావిపాడు క్రీడామైదానాల్లో నిర్వహిస్తారన్నారు.

ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

గిద్దలూరు రూరల్: భారతరత్న మాజీ ప్రధాని అటల్‌బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను ఆదివారం పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో పిడతల ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. పిడతల ఫౌండేషన్ వారు వ్యాసరచన పోటీలల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అధ్యక్షుడు పిడతల రమేష్‌రెడ్డి, డాక్టర్ సూరిబాబు, డాక్టర్ జేవీ నారాయణ, స్వరూపారెడ్డి, బి.ఎస్.నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా అయోధ్య అక్షతల నగరోత్సవం


అక్షతల నగరోత్సవంలో పాల్గొన్న భక్తులు

పొదిలి: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం అయోధ్య నుంచి వచ్చిన పవిత్ర అక్షతల నగరోత్సవం ఆదివారం పొదిలిలో వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంతోపాటు భక్తులు అక్షతలను తలపై మోస్తూ నగరోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. జై శ్రీరామ్ నినాదాలతో పొదిలి వీధులు మార్మోగాయి. కార్యక్రమంలో కుప్పం ప్రసాద్, వాకా వెంకటరెడ్డి, గునుపూడి భాస్కర్, యక్కలి శేషగిరిరావు, పందిటి మురళి, శ్రావణి వెంకటేశ్వర్లు, సామి రాజా, వెలిశెట్టి నారాయణ, మేడా నరసింహారావు, సోమిశెట్టి శ్రీదేవి, సోమిశెట్టి చిరంజీవి, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

వేడుకగా శ్రీవారి శాంతి కల్యాణం

రేగడపల్లి(కొనకనమిట్ల): మండలంలోని వాగుమడుగు పంచాయతీ రేగడపల్లి గ్రామంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని శనివారం రాత్రి శాంతి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో శ్రీవారి ఉత్సవమూర్తుల గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.


శ్రీవారి గ్రామోత్సవం

పారదర్శకంగా ఈ క్రాప్ నమోదు


గార్లదిన్నెలో పంట నమోదును పరిశీలిస్తున్న జేడీఏ

కొనకనమిట్ల: ఈ ఏడాది రబీ సాగుకు సంబంధించి మండలంలో సాగు చేసిన పలు రకాల పంటలకు ఈ క్రాప్ నమోదు క్షేత్రస్థాయిలో నిర్వహించాలని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని గార్లదిన్నె గ్రామ రైతు భరోసా కేంద్రం పరిధిలో ఈ క్రాప్ నమోదు ప్రక్రియను స్థానిక ఏఓ ప్రసన్న రంగలక్ష్మితో కలిసి పర్యవేక్షించారు. రబీ సాగుకు సంబంధించి మిర్చి, వరి, అలసంద, మినుము, పప్పుశనగ, పొగాకు, నూగులు, జొన్న, కూరగాయ పంటలను సాగు చేశారని అన్నారు. పీఎం కిసాన్ అనర్హుల జాబితా అందుబాటులో ఉంచామని, రైతులు తమ బ్యాంక్ అనుసంధానం చేసుకోవాలని అన్నారు.

భారతి సిమెంట్స్ ఆధ్వర్యంలో కేక్‌ల బహూకరణ


ప్రార్థనలో పాల్గొన్న భారతి సిమెంట్ ప్రతినిధులు

పొదిలి: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పట్టణంలోని చర్చిలకు భారతి సిమెంట్స్ ఆధ్వర్యంలో కేక్‌లు బహుకరించారు. ఆదివారం రాత్రి డిప్యూటీ మేనేజర్ ఎస్.వి.సుబ్బారెడ్డి, సేల్స్ ఆఫీసర్ సాంబశివారెడ్డి, వెంకటలక్ష్మీ ట్రేడర్స్ యాజమాన్యం వారు కేకులను ఆయా చర్చిలు, ప్రార్థన మందిరాల పాస్టర్లకు అందచేశారు. ఆనందంగా పండగ నిర్వహించుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సిమెంట్ దుకాణాల యూనియన్ అధ్యక్షుడు బోనం పిచ్చిరెడ్డి, బోనం మోహనరెడ్డి, డాక్టర్ యర్రం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని దారంవారిపాలెం గ్రామంలో ఆర్‌సీఎం చర్చిలో 30 మంది వృద్ధులకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ కార్యాలయం మేనేజర్ మందునూరి విజయభాస్కరరెడ్డి కుమార్తె దీక్షితరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా దళిత భుముజన రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో చర్చిలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంచి పెట్టారు. డీబీఆర్‌సీ రీజినల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, చర్చి ఉపదేశి గోనబోయిన రోశయ్య, ఏరియా కోఆర్డినేటర్ గోపనబోయిన వెంకటరావు, సంఘ పెద్దలు ఆబోతు కొండయ్య, దార్ల పాల్‌కుమార్, క్రీస్తు సోదరులు పాల్గొన్నారు.